# శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం

## సినిమా నవల



Creative Links Publications



శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధి సెట్టింగు

పద్మశ్రీ వారి

# శ్రీ వేంకటేశ్వరమహాత్మ్యం

(బాలాజి)

## సినిమా నవల

**1960-2010**

**'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' స్వర్ణోత్సవ సంవత్సరం**




**నవలారూపం**

**టి.ఎస్. జగన్మోహన్**



క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

1-8-725/A/1, 103 C, బాలాజీ భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,

నల్లకుంట, హైదరాబాద్ - 500 044

ఫోన్స్ : 98480 65658, 98485 06964

*Visit our website:* www.telugutalkie.com

*E-mail:* creativelinkspublications@yahoo.com

# శ్రీవేంకటేశ్వర మహాత్మ్యం - సినిమా నవల

**(Sri Venkateswara Mahathyam - Cinema Novel)**

**ప్రచురణ :**

**'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' 50 వసంతాలు** (9.1.1960 - 9.1.2010) **పూర్తి అయిన సందర్భంగా**

**ఆవిష్కరణ :**

**తిరుమల వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో**

**మార్చి, 2010**

**వెల :**

రూ. **150/-**

**$ 10**

**పుస్తక రూపకల్పన :**

**క్రియేటివ్ లింక్స్**

1-8-725/A/1, 103C, బాలాజి భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,

నల్లకుంట, హైదరాబాద్-500044.

ఫోన్ : 9848506964, 9848065658.

**ఈ పుస్తకం ప్రతులకు :**

**విశాలాంధ్ర బుక్ హౌస్,** అబిడ్స్, హైదరాబాద్- 500 001. ఫోన్ : 2474 4580 ; మరియు అన్ని శాఖలు

**నవోదయ బుక్ హౌస్,** ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్ - 500 027 . ఫోన్ : 2465 2387

**నవయుగ బుక్ హౌస్,** క్లాక్ టవర్ ఎదురుగా, సుల్తాన్ బజార్, హైదరాబాద్ - 500 027. ఫోన్ : 2475 4688

**తెలుగు బుక్ హౌస్,** ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్ - 500 027. ఫోన్ : 92474 46497

**క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్,** వెజిటబుల్ మార్కెట్ రోడ్, నల్లకుంట, హైదరాబాద్. ఫోన్స్:9848065658, 9848506964.

**మూవీ టైమ్,** వెజిటబుల్ మార్కెట్ రోడ్, నల్లకుంట, హైదరాబాద్ - 500 044. ఫోన్ : 6662 5007

# తెలుగువారి ఇలవేలుపు



వందే వాసుదేవం
బృందారకాధీశ వందిత పదాబ్జం
.........
సరసీరుహానన చక్రవిభ్రాజితం
తిరువేంకటాచల దేవం భజే                    - అన్నమాచార్యులు

సకలలోకైక రక్షకుడు, భక్త జనప్రియుడు, దయాసముద్రుడైన శ్రీ తిరుమల వేంకటేశ్వరస్వామి వెలసిన కాలం యిదమిత్థంగా తెలియదుకాని మనకు లభించిన బ్రహ్మాండ, వరాహ, వాయు, పద్మపురాణముల ఆధారంగా కొన్ని యుగాల క్రిందనే అవతరించినట్లు తెలుస్తుంది. బ్రహ్మోత్తర ఖండములో శ్రీవేంకటేశ్వరుని ఆవిర్భావము, కొండల అందచందాలు, తీర్థముల గురించి విపులంగా వివరింపబడింది.

ఆదిత్య పురాణంలో

శ్రీ వేంకటేశ మాహాత్మ్యం శ్రీనివాస ప్రసాదతః
శ్రీప్రదం సర్వదా సూత దయయాప్రోక్తవానసి॥

అని శౌనకుడు అడుగగా సూతుడిలా చెప్పాడు.

వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తికించన
వేంకటేశం సమో దేవో నభూతో నభవిష్యతి॥
శేషాచలే యన్మాహాత్మ్య మన్యక్షేత్రే నతత్ క్వచిత్
వేదేషు చ పురాణేషు వేంకటేశ కథామృతమ్
వర్ణితం చేతిహాసేషు భారతా ద్యాగమేషుచ॥



“వేంకటాద్రి వంటి పర్వతము భూమండలంలో లేదని, వేంకటేశుని మించిన దేవుడు గతంలో లేడు యిక భవిష్యత్తులో కూడా ఉండడని ఆదిత్య పురాణంలో చెప్పబడింది. శేషాచలం గొప్ప మహత్తుగల పర్వతం. వేదాల్లో, పురాణాల్లో వేంకటేశకథామృతం వర్ణింపబడింది - భారతం వంటి యితిహాసాలలో కూడా తిరుమల గురించి చెప్పబడింది. ఇక్కడ కొలువైన వేంకటాచలపతికి అర్చకులు సమర్పించిన నైవేద్యమును అందరూ తీసుకోవాల్సిందే - సంశయము అక్కరలేదని - ఆ స్వామి ప్రసాదము, తీర్థము, ఆర్తిత్రయాన్ని నివారిస్తుందని కూడా యీ పురాణంలో చెప్పబడింది.

వైకుంఠవాసి శ్రీమహావిష్ణువుకు భూలోకంలో నివసించాలనే కోరిక ఉన్నందున, నారదునితో తగిన స్థలము చూడమని చెప్పాడట. నారదుడు తిరిగి తిరిగి భూలోకంలో ‘వేంకటాఖ్యో మనోహరం’ ఐన తిరుమలను వర్ణించాడిలా.

అస్తి కశ్చిద్గిరివరో వేంకటాఖ్యో మనోహరః
త్రింశద్యోజనమాయామీ యోజనత్రయ విస్తృతః

మేరు పర్వతముతో సమానమైన ఒక పర్వతం దక్షిణ భాగాన వుంది. జంబూనదీ తీరాన మూడు యోజనముల వెడల్పు ముప్పై యోజనముల పొడవు గల యీ పర్వతం ఏట వాలుగా, దక్షిణం నుండి ఉత్తరానికి వ్యాపించగా, అక్కడ 1008 తీర్థాలున్నాయని, ఆదిలక్ష్మితో విహరించడానికి మీకదే తగిన దివ్యస్థలమని నారదుడు చెప్పాడని బ్రహ్మాండ పురాణంలో వుంది.

ఇక్ష్వాకు వంశ ప్రభువు దిలీప చక్రవర్తి కుతూహలుడై వేంకటాచల మహాత్మ్యము విని దానిని సందర్శించినాడట. అదే వంశపువాడైన అయోధ్యాప్రభువు దశరథ మహారాజు కూడా వేంకటాద్రిని సందర్శించాడని బ్రహ్మాండ పురాణంలో తెలుపబడింది.

రాజా దూర్వాసనం పృష్ట్వా దిలీపోగృహమాగతమ్
శ్రుత్వా శ్రీరంగమాహాత్మ్యం శ్రీ ముష్ణస్యచ వైభవమ్
వేంకటాచల మాహాత్మ్య మథ ప్రపచ్ఛసాదరమ్

వైష్ణవ క్షేత్రాలలో శ్రీరంగం, శ్రీముష్ణం ప్రసిద్ధమైనవి. శ్రీరామచంద్రుడు కూడ ఒకసారి శ్రీరంగనాథుని దర్శించుకున్నట్లు రామాయణం చెబుతుంది. ఆంజనేయుని తల్లి అంజనీదేవి పుత్రసంతానార్థియై తిరుమలకు వెళ్లి వేయి వత్సరములు తపస్సు చేసినట్లు ఒక ఐతిహ్యాం.

శ్రీ వేంకటగిరే సప్త సాహస్రం వత్సరాన్మునః
తపః కురు తతః పుత్రమవాప్యసి సుశోభనమ్ - బ్రహ్మపురాణం

ఒక ఎరుకలసాని వేషంలో వచ్చిన ఒక దేవత, అంజనీదేవికి యీ ఉపదేశం చేసిందట - ఆ విధంగా ఆంజనేయ జననం జరగటం చేత తిరుమలకు అంజనాద్రి అని కూడా వ్యవహారం వుంది.

ఈ పర్వతానికి - శ్రీ పర్వతమని, శ్రీశైలమని, వృషాద్రి, నారాయణాద్రి, వేదాద్రి అని కూడా పేర్లు గలవు.

వాసుదేవే వహన్ భక్తిం
పురాణ పురుషోత్తమే
తత్కథాలాపకుతుకః
స్మయమాన ముఖోమునిః
దదర్శ నారాయణాద్రి
తత్ర నారాయణాశ్రమమ్ - పద్మపురాణం

ఈ కొండపైన మణిమయ శిలలు, అద్భుతమైన రాతి పొరలు, రత్న, స్వర్ణ, రజిత యితర విలువైన ఖనిజాలు, అపరిమితమైన ఔషధ విలువలు గల చెట్లు, లతలు, గుల్మములు, మధురమైన జలములు గల తీర్థరాజములు పుష్కలంగా ఉన్నట్లు సుమారు 50 శ్లోకాలలో వర్ణింపబడింది. జాబాలి తీర్థం, పాతాళగంగ, భీమ తీర్థము, కుమారధార, పాపనాశన, ఆకాశగంగ తీర్థాల వివరాలున్నాయి.

ఆకాశగంగామన్వాప్య సమస్త ఫలదాయినీమ్
ఆసాద్యామాప్లవంచ చకార నిరుపప్లవ ॥

అని తీర్థ మహిమ గురించి వివరింపబడివుంది. పాపనాశ తీర్థమునకు పోయి స్నానానుష్ఠాదులు చేసి మూడు దినములుండి తరువాత సమస్త పుణ్యఫల ప్రదమగు ఆకాశగంగా తీర్థమున స్నానమాడుట అనేది నేటికీ ఆచారంగా వస్తున్న విషయంగా గమనించవచ్చు. ఇక్కడ వైఖానసాంగనలు కూడ స్నానమాచరిస్తారని వుండడం వల్ల యిక్కడి వైఖానస సాంప్రదాయానికి అదే మూలమని కూడ తెలుస్తుంది. అలాగే తిరుపతిలో ప్రసిద్ధమైన కపిలతీర్థం గురించి యిలా వుంది. శేషశైల పర్వత సానువుల్లో "ఉపాంతే చోక్షశైలస్యోపేత్య నిర్మల నిర్ఝరమ్'' అనే ప్రసక్తి వల్ల కపిలతీర్థమున్నట్లు తెలుస్తుంది. వైఖానస సాంప్రదాయార్చకులు ముందుగా వరాహదేవుని అర్చించి, పిదప శ్రీనివాసునికి పూజాదికాలు నిర్వర్తించినట్లు పద్మపురాణంలో వుంది.

వారాహ వపుషం శౌరి దండవత్ప్రణి పత్య చ
శిరస్యంజలిమా బధ్య స్మరన్నాశ్చర్య మీదృశమ్



ఒక రాజుకు అశరీరవాణి వినిపించిన ప్రకారం యిలా ఉంది - ఓ రాజా! మీరు విల్లంబులు ధరించి వరాహమును వేటాడుట కాదు - వారెవరోకారు శౌరి రూపమే. అక్కడ ఉన్న విశాలమైన పుట్టలో నల్లని ఆవుల క్షీరాన్ని కుమ్మరించిన స్వామి ప్రసన్నుడై ప్రత్యక్షమౌతాడు. స్వామి శౌరి రూపమే అని చెప్పడం చేత, వల్మీక మూలమందు క్షీరధారలు కురిపించి, స్వామి వారి అనుగ్రహం పొందాడు. వారి కోరిక మీద, స్వామి పుష్కరిణికి పశ్చిమ భాగమందు ఒక అందమైన విగ్రహం చేయించి, మంత్ర పూర్వక ప్రతిష్ఠ చేసినట్లు గల ఒక కథ ద్వారా, యీ వరాహ స్వామి, వేంకటేశ్వరస్వామి కంటే పూర్వుడని తెలుస్తుంది - ఆది వరాహ స్వామి వారే, వేంకటనాధునికి, తనకు చేరువగల ఒక గుహ యందు వసింపుమని, భక్తుల కోరిక తీర్చే యిలవేల్పుగా నుండుమని ఆదేశించినట్లు తెలుస్తుంది. శ్రీనివాసస్వామి, పుష్కరిణికి దక్షిణ దిశయందు గల గుహలో వెలసినాడు. అదే స్కంధ పుష్కరిణిగా ప్రసిద్ధము. శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద, పంచమాశ్వాసంలో స్కంధ సరస్తటి గురించి పద్యం వ్రాశాడు.

పద్మపురాణ - క్షేత్రకాండలో శ్రీవేంకటాచలస్వామి మాహాత్మ్యమను అధ్యాయంలో, శ్రీవరాహ ఆవిర్భావ ఘట్టంలో యీ శ్లోకాలు లభించాయి. అందులో ఇది ఒకటి.

**శ్రీనివాసోఽపి శేషాద్రే తతః స్వామి సరస్తటే**
**నివస న్వాత్మనః కుర్వ౯ అర్వాచీ౯ సుఖాత్మనః**

చాలా ప్రాచీనతగల యీ పుష్కరిణి యందు ప్రాతఃకాలమున దేవతలు స్నానానుష్ఠాదులు చేసి స్వామిని యర్చించి పోతారని తెలియుచున్నది. పార్వతీదేవి తపమాచరించిన ప్రదేశాలలో శేషశైల మొకటిగా ప్రసిద్ధి చెందినది. ("పురారి దయితా పుణ్యాపురుషార్థ ఫలప్రదా సమీపే శ్రీనివాసస్య సైషాంజన గిరేస్తటే"). ఈ సప్త పర్వతాలలో అంజనాద్రి ఒకటి కలదు. 'ఆ పర్వతముపై "ప్రీతః కపర్దీ" శివుని ప్రీతి కొరకు గిరిసుత తపమాచరించడం వలన,

యీ సప్తగిరి ఎంత ప్రాచీనమైనదో మనకు తెలియగలదు. సప్తగిరి యందు గల స్వామి పుష్కరిణికి రెండు విశిష్టతలు. ఒకటి కుమారస్వామి ప్రతిష్ఠితము - రెండు సర్వతీర్థములకెల్ల శ్రేష్ఠమైన దగుట. స్వామివారి పుష్కరిణిని విశ్వామిత్ర వశిష్ఠాది సప్తరుషులు, వాల్మీకి, వ్యాస, శుక, శౌనకాదులు, నారదాది భక్తులు ఎంతో ప్రస్తుతించారు. స్వామి పుష్కరిణిని స్పర్శించినా, మూడు దోసిళ్ల త్రాగినా, స్నానమాడినా, పాప క్షాళితమై యిహపర సౌఖ్యాలు పొందడమే కాక పూర్వజన్మ కృతపాప సంచయమంతా మాయమౌతుందని ఆదిత్య, బ్రహ్మ, బ్రహ్మోత్తర, పద్మ, గరుడ పురాణాలలో స్పష్టంగా చెప్పబడింది. తరిగొండ వేంగమాంబ వేంకటాచల మాహాత్మ్యంలో యీ తిరుమల గురించి అనేక విశేషాలు లభిస్తాయి.

**ఆలయ ఉద్ధరణ :**

క్రీ.శ. 945 కాలంనుండే ఆళ్వారుల రాకతో శ్రీనివాసుని కీర్తి వైభవాలకు ప్రచారం జరిగింది. 12వ శతాబ్ది మధ్యకాలంలో ప్రాచీన దేవాలయ కుడ్యాలకు మరమ్మత్తులు చేశారు. సుందరపాండ్య ప్రభువు, చోళ ప్రభువు కులశేఖరాళ్వారులు విశేషంగా దేవాలయ అభివృద్ధి పనులు, మంటపాలు నిర్మించి ఇదే కాలంలో దక్షిణవైపు గల సంపంగి ప్రదక్షిణ మార్గాన్ని ఏర్పాటు చేశారు. పురాణాల ఆధారం గమనిస్తే, పుట్టచేత కప్పబడిన శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని చూచిన తొండమాన్ చక్రవర్తి చిన్న మండపం కట్టించాడు. 3, 4 శతాబ్దాల నుండి, 8, 9 శతాబ్దాల వరకు గల వివిధ కాలాల రాజులు, సామంతులు వివిధ దశల్లో అభివృద్ధి చేశారు. 1933 వ సంవత్సరంలో, మహంతుల పాలన నుండి, తిరుమల-తిరుపతి దేవస్థానంగా, స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా అవతరించింది.

ఇంతటి ప్రశస్తి గల తిరుమలకొండ ప్రకృతి సౌందర్య శోభితము. ఈ తిరుమల క్షేత్ర తీర్థములు జగత్ప్రసిద్ధములు. ఇక్కడి అర్చనాది కార్యక్రమాలు 9వ శతాబ్దిలో శ్రీమద్రామానుజాచార్యులు ఏర్పాటు చేసిన విధంగా నేటికీ అమలులో ఉన్నాయి. విశిష్టాద్వైత సిద్ధాంత ప్రతిపాదకుడు, ఎంబెరుమానారుగా, యతిరాజుగా విశ్రుతులైన శ్రీమద్రామానుజులు, సాలగ్రామ భూషితములైన యీ కొండలను తన పాదముల చేత స్పర్శించజాలక, మోకాళ్లపై ఎక్కి స్వామిని దర్శించుకున్నారు అని ప్రతీతి. విశిష్టాద్వైత సంప్రదాయాలను కంచి, శ్రీరంగం, తిరుపతులలో ఒకేరీతిగా సాగునట్లు ఏర్పాట్లు చేసినారు. అర్చనలు, సేవలు, అలంకారాలు, నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవ, బ్రహ్మోత్సవ విధి విధానాలు వైఖానస ఆగమోక్తంగా, నవాహ్నికంగా జరుగుతాయి. స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రంతో సమాప్తమగురీతి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. అంకురారోపణ, ధ్వజారోహణ, ధ్వజావరోహణ గాక పలు రకాల సేవలు మాడ వీధులలో తిరిగే విశేషవాహనోత్సవాలు భక్తులకు నేత్రోత్సవం చేస్తాయి. అన్ని సేవల కన్న విశేషము 'గరుడసేవ'. ఆనాడు శ్రీవిల్లి పుత్తూరు నుండి ఆండాళ్ సమర్పించే తులసి మాలలు, విశేషమైన గొడుగులతో వేలాదిమంది భక్తజనులు కాలినడకన బయలుదేరి గరుడసేవనాటికి తిరుమల చేరుకొని అత్యంత భక్తి ప్రపత్తులను సమర్పించుకుంటారు. వీరంతా, దివ్య ప్రబంధగాన కైంకర్యముతో పరవశించి, సేవిస్తున్న దళిత శ్రీవైష్ణవులే. ఇంకా స్వామివారు, ముత్యాలపందిరి, హనుమత్సేవ, హంసవాహనం, గజవాహనం, స్వర్ణరథం, సర్వభూపాలవాహనం, సూర్యప్రభ, చంద్రప్రభలలో ఊరేగి చివరిరోజు దివ్యవిమాన రథోత్సవంపై వేంచేసి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ రథోత్సవసేవ, జన్మజన్మాంతర పాప జటలిని పోద్రోచు దోవ అని భావిస్తారు.

వార్షికోత్సవాలలో ముఖ్యంగా వసంతోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఇవిగాక, సార్వభౌముని వేషంలో స్వామివారి పారువేట ఉత్సవం, శ్రీరామనవమి, గోకులాష్టమి, దసరా, దీపావళి, ఉత్సవాలు జరుగుతాయి - లక్షలాదిమంది భక్తులు ప్రతి తెలుగు సంవత్సర ఉగాదినాడు స్వామివారి ఆశీస్సుల కోసం వస్తారు.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆధ్వర్యంలో ధార్మిక ప్రచార పరిషత్తు, ఆధ్యాత్మిక సాహితీ ప్రసంగాలు, ప్రచురణలు ఏర్పాటు చేసింది. ధార్మిక పుస్తకాలు, పురాణాలు భారత, భాగవతాలను ముద్రించింది. రాష్ట్రంలోను, దేశంలోను కల్యాణమంటపాలు నిర్మించింది. ధార్మిక ప్రవచనాలను ఏర్పాటు చేస్తుంది. ఇటీవల కొత్తగా కల్యాణ కార్యక్రమం ప్రారంభమై, వేలాదిమందికి టి.టి.డి. ఖర్చుతో పెళ్లిళ్ల జరిగాయి. నిత్యాన్నదాన సంతర్పణ కార్యక్రమం, ఉద్యానవనాలు పెంచడం, ఆయుర్వేద మొక్కల పెంపకం, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతుంటాయి.

తిరుమల నాధునికి విశేషంగా కీర్తనా కైంకర్యం చేసిన పదకవితా పితామహుడు అన్నమాచార్యులు కడప జిల్లా తాళ్లపాక నివాసి. పరమపురుషుని పలువిధాల అక్షరార్చన చేసి సంకీర్తన కళా ప్రపంచానికే కీర్తి పతాకాన్ని ఎగురవేశాడు. సుమారు 32వేల కీర్తనలలో పదసాహిత్య భాండాగారాన్ని అందించాడు - అన్నమయ్య వంశీకులైన, తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, చినతిరుమలాచార్యులు, తిమ్మక్క, నరసింహకవి, పెదతిరువెంగళనాథుడు, తాళ్లపాక చిన్నన్న, కోనేటి తిరువెంగళనాధయ్య, వీరంతా తిరుమలేశునిపై వివిధ ప్రకియలలో రచన చేసి తరించారు.

శ్రీకృష్ణదేవరాయులు తన జీవితకాలంలో 8 పర్యాయాలు స్వామివారిని దర్శించి, అనేక స్వర్ణాభరణాలు సమర్పించారు. ఆనందనిలయానికి బంగారు పూత చేయించింది రాయలే. స్వయంగా శ్రీ వేంకటనాధుని భక్తుడై, తన 'ఆముక్తమాల్యద'ను స్వామికి అంకితం చేశారు. స్వామిని దర్శించి, భక్తి ప్రపత్తులతో సేవించిన కవులు, వాగ్గేయకారులూ ఉన్నారు. పింగళి సూరన, అల్లసాని, తెనాలి రామకృష్ణుడు, కవయిత్రి మొల్ల, ముద్దు పళని, త్యాగరాజు, పురందరదాసు, ఔత్తరాహుడైన హథీరాంజీ వంటి భక్తులెందరో తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషలలో కవితా రసమాధురిని గుప్పించినారు.

ఎందరో గాత్ర, వాద్య కళాకారులు తమ తమ గాత్రవాద్య నైపుణ్యం ప్రదర్శించినారు. ఎందరో జానపదులు, గిరిజనులు స్వామి భక్తి పరాయణులు, కోట్లాది భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

అందరికి కొంగు బంగారమై దేవాదిదేవుడు శ్రీతిరుమల కొండపై కొలువైవుండి కలియుగాంతం వరకు భక్తులను అనుగ్రహిస్తూ ఉంటాడు.

నిత్యకల్యాణం పచ్చతోరణంగా విలసిల్లే శ్రీ తిరుమల కొండల విహారం, స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలు తీసుకోవడం, జీవితంలో మరపురాని ఘట్టాలు.

వేంకటేశ్వరస్వామివారి కథ ఆధారంగా చలన చిత్రసీమలో ఎన్నో వైభవ ఘట్టాలతో చక్కని సినిమాలు వచ్చాయి. అన్నిటిలో తలమానికం వంటిది పద్మశ్రీవారు నిర్మించిన 'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం'.

**- శేషం రామానుజాచార్యులు**

# మా మాట

క్రియేటివ్ లింక్స్ ప్రచురణల ద్వారా తెలుగు చలన చిత్రాలలో విభిన్నరంగాలకు చెందిన విశిష్టమైన వ్యక్తులకు సంబంధించిన జీవన ప్రస్థానాన్ని ఉన్నత విలువలతో కూడిన సాహితీ గ్రంథాలుగా ప్రచురించటం జరుగుతోంది. ప్రచురించిన పుస్తకాలు సాహితీ ప్రియుల, పాఠకుల ఆదరణకు పాత్రమయ్యాయి.

ముఖ్యంగా సినీ స్వర్ణయుగంగా చెప్పుకునే 1950-1970 సంవత్సరాల మధ్య వచ్చిన ఆణిముత్యాల వంటి కొన్ని చిత్రాలపై కథాకథన రూపంతో నవలా రూపంగా ప్రచురించవలసిందిగా విజ్ఞులు, రసజ్ఞులయిన పాఠకులు తరచూ కోరుతున్నారు. అయితే గతంలో విడుదలయిన వెండి తెర నవలలను పరిశీలించగా దాదాపు 100కు పైగా నవలలు ప్రచురితమయ్యాయని, కొన్ని చిత్రాలు ముందుగా వివిధ సినిమా పత్రికలలో సీరియల్‌గా వచ్చి ఆ తదుపరి పుస్తకరూపంలో వచ్చాయని తెలిసింది. వాటిలో 'షావుకారు', 'మల్లీశ్వరి', 'మాయాబజార్', 'ఇద్దరు మిత్రులు', 'ముత్యాలముగ్గు', 'శంకరాభరణం' వంటి ఎన్నో చిత్రాలు పాఠకులను అలరించాయి. ఇదంతా 1960-70 మధ్యకాలం నాటి మాట.

నేడు చాలా చిత్రాలు వీడియోల రూపంలో లభిస్తున్న సమయంలో ఎంతో శ్రమతో కూడుకున్న నవలారూపం వంటి పుస్తకాలకి పాఠకుల ఆదరణ ఎంత వరకు ఉంటుందన్న సంశయం ఉన్నా ప్రయత్నలోపం ఉండకూడదన్న ఉద్దేశంతో చాలా చిత్రాలను పరిశీలించటం జరిగింది. తెలుగువారికి యిష్టదైవమైన శ్రీవేంకటేశ్వరుని దివ్యగాథను అపూర్వంగా చిత్రీకరించి, అఖండ విజయం సాధించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న పద్మశ్రీ పిక్చర్స్‌వారి 'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' (9.1.1960) చిత్రం కథా రూపంలో ప్రచురించటం జరగలేదని తెలుసుకొని ఆ చిత్ర దర్శకులు పుల్లయ్యగారి కుమార్తెలు శ్రీమతి పద్మ, శ్రీమతి రాధగార్లను కలవగా వారు సహృదయంతో అంగీకరించటం జరిగింది. ఈ విధంగా గత రెండు సంవత్సరాలుగా ఈ చిత్రానికి సంబంధించిన విషయసేకరణ పూర్తి చేసి మొత్తానికి ఏడుకొండల వాడి దయ వల్ల 'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' చిత్రానికి నవలారూపాన్ని తేగలిగాము.

ఈ పుస్తకం ప్రచురితం అవుతుందని తెలిసి ఆనందించిన మహానటుడు శ్రీ గుమ్మడిగారు. ఆయన చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరపడానికి ప్రయత్నాలు జరుపుతుండగా ఆయన మన మధ్య లేకపోవడం మాకు తీరని లోటు. సాత్విక, కరుణ రస పాత్రలేకాక, క్రోధమూర్తి భృగువుగా యీ చిత్ర ప్రారంభంలో ఆయన నటన ఉన్నత శిఖరాలనందుకుంది. దాదాపు ఆరు దశాబ్దాల పాటు అఖిలాంధ్ర ప్రేక్షకులను సమ్మోహపరిచిన మంచి మనసున్న మన గుమ్మడిగారికి మనస్ఫూర్తిగా యీ గ్రంథాన్ని నివాళిగా సమర్పించుకుంటున్నాము.

ఈ పుస్తక ప్రచురణ యజ్ఞంలో మాతో అన్ని విధాలుగా పాలుపంచుకొని సహాయ సహకారాలు అందజేసి అన్ని విషయాలు చర్చించి, యీ చిత్రం గురించి, పుల్లయ్యగారితో, వారి కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని తెలియజేసి ఆ చిత్ర విశేషాలను, పూర్వాపరాలను తెలియజేసిన వి.ఎ.కె.రంగారావుగారికి, అడిగిన వెంటనే పుస్తక ప్రచురణకు అంగీకరించిన పుల్లయ్యగారి కుమార్తెలు శ్రీమతి పద్మ (హైదరాబాద్), శ్రీమతి రాధ (చెన్నై)గార్లకు, కష్టతరమైనా ఎంతో ఓపికతో యీ చిత్ర సన్నివేశాలను, సంభాషణలను కథారూపంలో మలచిన శ్రీ టి.జగన్మోహన్‌కు, అపురూప ఛాయాచిత్రాలు అందించిన శ్రీ హరిబాబు (ప్రముఖ నిశ్చల ఛాయాగ్రాహకుడు శ్రీ 'జైహింద్' సత్యం సహచరుడు) కుటుంబసభ్యులకు, తిరుమల క్షేత్ర విశిష్టతను తెలియజేసిన శ్రీ శేషం రామానుజాచార్యులు గారికి, సినీ, సంగీత విశేషాలను లోతుగా పరిశోధించిన డా॥వి.వి.రామారావుగారికి, ఆర్థిక ప్రతిబంధకాలు రాకుండా మమ్మల్ని ఎప్పుడూ ఉత్సాహపరిచే మిత్రుడు యం.వేణుగోపాల్‌కు, సి.గౌరినాథ్, జె.మధుసూదన శర్మ, పంచకర్ల రమేష్ గార్లకు, యీ చిత్రంపై పరిశోధనలో సహకరించిన డైరక్టర్ మరియు స్టేట్ ఆర్కైవ్స్ సిబ్బందికి, వేటపాలెం సారస్వత నికేతనం అధ్యక్షులు కె.వి.డి.మల్లిఖార్జునరావుగారికి, గౌరవ కార్యదర్శి ఆర్.వి.శేషగిరిరావుగారికి, పాటల వివరాలు తెలియజేసిన ఆచ్చి వేణుగోపాలాచార్యులు (వేణుగోపాల్) గారికి, పరిపరి విధాల సహకరించిన మిత్రులు శ్రీ రావి కొండలరావు, శ్రీ కొమ్మినేని వెంకటేశ్వరరావు, శ్రీ మొదలి నాగభూషణ శర్మ, శ్రీ గోరుసు జగదీశ్వరరెడ్డి, శ్రీ గరిమెళ్ల సీతారామదాసు, శ్రీ సంజయ్ కిషోర్, శ్రీ ఏలేశ్వరపు రఘురామశర్మ గార్లకు, పుస్తక ప్రచురణలో సహకరించిన దినేష్, లక్ష్మీ శ్రీనివాస్, శ్రీవర్ధన్ మున్నగువారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. సహృదయులైన పాఠకులు ఎప్పటిలాగే యీ పుస్తకాన్ని కూడా ఆదరిస్తారని ఆశిస్తూ...

భవదీయులు **సూరిబాబు, శ్రీకాంత్**

# పలికించినవాడు శ్రీవేంకటేశ్వరుడు

లలిత కళలు భగవద్దత్తమైన వరప్రసాదాలు! కష్టాల్లో ఉన్న మానవుల మనసులను సేదతీర్చి, సాంత్వన చేకూర్చి, ఆనందోల్లాసాలను కలిగించే మహత్తరశక్తి సాధనాలవి! ఈ లలిత కళలలో సాహిత్యానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది. "బ్రహ్మదేవుని సృష్టిలో అయినా లోపాలు ఉండవచ్చునేమోగాని, కవి సాహిత్య సృష్టిలో మాత్రం లోపాలు ఉండవని, అందువల్ల, కవి బ్రహ్మకన్నా గొప్పవాడని'' సాహిత్య ఆలంకారికులు కవిని అత్యున్నత స్థానమిచ్చి గౌరవించారు. దైవకృపలేనిదే రచన చేయడం, ఆ రచన ద్వారా నలుగురి మన్నలను పొందడం సాధ్యం కాదు! ప్రతి సాహిత్య సృజన వెనుక, భగవంతుని ప్రచ్ఛన్న హస్తం ఉండి తీరుతుంది!

భగవంతునికి సంబంధించిన రచనలు చేయడం, ఆ భగవంతుని గుణగణాలను కీర్తించడం, ఆయన లీలలను తనివితీరా వర్ణించడమనేది సాహిత్యకారుని పూర్వజన్మ సుకృత ఫలం! అది భగవంతుని పూలతోటలోని సుమాలను కోసి, ఆయన దివ్య చరణాల మీదే ఉంచడం వంటి పవిత్ర కార్యం! దేవుడిచ్చిన కళను దేవుడికే నివేదన చేయడం గొప్ప అదృష్టం! అందుకు ఎంతో పుణ్యం చేసుకోవాలి!

'శ్రీవేంకటేశ్వర మహాత్మ్యం' సినిమా నవల రచన చేసే సదవకాశం నాకు లభించడం నా మహద్భాగ్యం! ఇది సినిమా నవల అనేది ప్రాపంచిక దృష్టి! ఇది ఒక భాగవత కథ అనేది పారమార్థిక దృష్టి! భగవత్కార్యంగా భావించి, రచనకి ఉపక్రమించిన నా మనోనేత్రాల ముందు యన్.టి.రామారావు, సావిత్రి, యస్.వరలక్ష్మి వంటి నటులు పూర్తిగా అదృశ్యమై, ఆ స్థానంలో వారు ధరించిన శ్రీమహావిష్ణువు, పద్మావతి, లక్ష్మీదేవి వంటి పౌరాణిక పాత్రలు మాత్రమే దర్శనమిచ్చాయి. ఒక దివ్యకథను రచిస్తున్నానన్న మహత్తరానుభూతి కలుగగానే, మస్తిష్కపు మంజూషలో నిక్షిప్తమైన పద సంపద బయటికి వచ్చింది. పోతన మహాకవి అన్నట్లు "పలికించినవాడు శ్రీ వేంకటేశ్వరుడు''.

భవ భయ హరము, యిహపర సాధనములయిన యీ గొప్ప రచనని చేయడానికి నియోగించిన భగవత్సేవకులు సూర్యనారాయణ (మా సూరిబాబే!) శ్రీకాంత్ గార్లకు, నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు!

పుస్తకాన్ని రచించడం ఒక ఎత్తు అయితే, ఆ పుస్తక ప్రచురణ భారాన్ని భుజస్కంధాల మీద వహించి, సక్రమంగా ఆ మహత్కార్యం నిర్వహించడం మరొక ఎత్తు! ఈ ఘనత క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్‌ది! అది నా మాతృ సంస్థ! తల్లి ఋణాన్ని తీర్చుకోగల ననుకొనే అవివేకిని కాను నేను!

"పుస్తక ప్రచురణ అనేది గొప్ప యజ్ఞం!'' అని గురజాడ ఏనాడో అన్నారు. ముఖ్యంగా, నా శ్రేయోభిలాషి వేణు గాని లేకపోతే, నా రాతప్రతి, పుస్తకరూపంలో యిలా బాహ్య ప్రపంచానికి దర్శనమిచ్చేది కాదు! క్రియేటివ్ లింక్స్ కుటుంబంలో అతను ఓ విడదీయరాని, ముఖ్యమైన సభ్యుడు. చేసిన మేలుకి కృతజ్ఞతలు చెప్పడం కనీస మానవధర్మం! అతనికి నా హృదయపూర్వక ధన్యవాదాలు!

అలాగే, 'కిన్నెర' రఘురామ్ గారికి, శ్రీవర్ధన్‌కి, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు!

శ్రీవేంకటేశ్వర స్వామి భక్తవరదుడు! శిష్టరక్షణ శీలుడు; ఆ స్వామి మా సూరిబాబుకి, శ్రీకాంత్‌కి, వేణుకి, వర్ధన్‌కి సదా ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఇచ్చి కాపాడాలని, వారి సత్కార్యాలకి సర్వత్రా అండదండలను చేకూర్చాలని మనసారా ప్రార్థిస్తూ...

**– రచయిత**

**వి.ఎ.కె. రంగారావు**

# విందు మాట

**శ్రీ** మల్లాది రామకృష్ణశాస్త్రిగారి రచనా పాటవం దర్శకులు పి.పుల్లయ్యకు తెలియనిది కాదు. అయినా సరే "శ్రీవేంకటేశ్వర మహాత్మ్యం"(1960)లో ఒక పాటే, అతి సాధారణమైన శివలోక సన్నివేశానికి వ్రాయించుకున్నారు. ఈ కినుకతోనే నేనీ చిత్రం చూశాను, బొబ్బిలిలో, అప్పుడు మా నాన్నగారు నడుపుతున్న శ్రీరామా టాకీసులో.

ఆ కినుక మాయమైపోవడానికి ఒక రీలు కూడా పట్టలేదు. అయితే యిదెంతటి చిత్రమో బోధపడటానికి కొన్నేళ్లు పట్టింది. అంతకు యిరవైయేళ్ల ముందు పి.పుల్లయ్య దర్శకత్వంలో తయారయినదే, నేను చూడలేదుగాని అందులో శాంతకుమారి, సి.ఎస్.ఆర్., మద్దూరి బుచ్చన్న శాస్త్రి (పద్మావతి, శ్రీనివాసుడు, బావాజీ) పాడిన పాటలు రికార్డుల ద్వారా నేనెరిగినవే.

బాలాజీ భక్తులు యావద్భారతమంతా వున్నా, యీ కథతో ఎక్కువ సినిమాలు రాలేదు. మొదటిది శ్రీనివాస్ సినీటోన్ "శ్రీనివాస కల్యాణం"(తమిళం, 1934, ఎ.నారాయణన్) నటీనటులు పి.ఎస్.శ్రీనివాసరావు (యితని వద్ద మూడు దశాబ్దాల తరువాత ఆర్.బాలసరస్వతీ దేవి ఉరఫు కోలంకారాణి భజనలు నేర్చింది), ఆర్.బి.లక్ష్మీదేవి (ఈమె సి.రామచంద్ర మొదటి సినిమా 'జయక్కొడి'లో–తమిళం–నాయిక). రెండవది ఫేమస్ పిక్చర్స్ వారి "శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం–బాలాజి" (తెలుగు, 1939, పి.పుల్లయ్య). మూడవది మహాత్మ పిక్చర్స్ "శ్రీ శ్రీనివాస కల్యాణ" (కన్నడం, 1952, డి.శంకర్‌సింగ్ – బి.విఠలాచార్య). విమలానందదాస్ (పండరీబాయి సోదరుడు), ప్రతిమాదేవి (శంకర్‌సింగ్ భార్య, రాజేంద్రసింగ్ బాబు తల్లి). నాల్గవది పద్మశ్రీ పిక్చర్స్ "శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం–బాలాజీ" (తెలుగు, 1960, పి.పుల్లయ్య) ఎన్.టి.రామారావు, సావిత్రి, ఎస్.వరలక్ష్మి యిత్యాదులు. అయిదవది శ్రీనివాస ఆర్ట్స్ కంబైన్స్ "శ్రీ శ్రీనివాస కల్యాణ" (కన్నడం, 1974, విజయా కె.) రాజ్‌కుమార్, బి.సరోజాదేవి, మంజుల, ఆదవాని లక్ష్మి. ఆరవది 'శ్రీ తిరుపతి వేంకటేశ్వర కల్యాణం" (తెలుగు, 1979, ఎన్.టి.రామారావు) ఎన్.టి.రామారావు, జయసుధ, జయప్రద. చివరి రెండూ వర్ణచిత్రాలు. పై చిత్రాలన్నీ డబ్బులు రాల్చినా విజయఢంకా మ్రోగించినది పద్మశ్రీవారిదే.



'శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' (1939)లో సి.ఎస్.ఆర్.

ఈ పద్మశ్రీ చిత్రం తమిళానికి "శ్రీనివాస కల్యాణం"గానూ, హిందీకి "భగవాన్ బాలాజీ" (1961) గాను అనువదించబడింది. అరవంలో సుమారుగా ఆడింది. హిందీలో విడుదలే అంతంత మాత్రం. ఈ తమిళ నకలుకు యిటీవలే రంగులు పూసి, స్కోప్‌లోకి మార్చి అదే పేరుతో విడుదల చేశారు.

"భగవాన్ బాలాజీ"లో ఎస్.వరలక్ష్మి, శాంతకుమారి తమ నాలుగు పాటలూ తామే పాడుకొన్నారు. 'శ్రీ దేవ్ తేరీ హుం అర్ధాంగినీ', 'గోపాల నందగోపాలా' భలే భేషుగ్గానూ, బాగానూ పాడగా, యివి రెండూ ఒక రికార్డుగా (జిఇ33536) విడుదలైనవి. తక్కిన పాటలు గీతా దత్, మన్నా డే, లత, ఆశా, రఫీ, మహేంద్ర

ఫేమస్ ఫిలిమ్సు వారి — డిసెంబరు విడుదల!

# వేంకటేశ్వర మహాత్మ్యం

డైరెక్టరు:
పి. పుల్లయ్య బి. ఏ.

**తారాగణము:**




| | |
|---|---|
| సి. యస్. ఆర్. | శాంతకుమారి |
| బుచ్చికృష్ణశాస్త్రి | రాజేశ్వరి |
| శాస్త్రి | రాజా |
| పండిట్ రావు | నాగమణి |
| బంగారు | సంజీవకుమారి |
| రామచంద్రరావు | నాగరత్నం |
| గంగయ్య | సరోజిని |
| జిల్లెళ్ల | మోహన |
| విశ్వనాథం | |
| ఆదినారాయణ బి. ఏ. | |

**కవి:** కవికోకిల. **శిల్పము:** శర్మ.

ప్రపంచమంతా వైష్ణవ మాయ ఆవరించింది. తిరుపతి వేంకటేశ్వర విగ్రహము శ్రీ మహావిష్ణువు కలియుగ రూపమని ఒక్క బావాజీయే గ్రహించగలిగాడు. క్రమేణ హాథీరాంగా అహంకర్తృత్వం అంతరించింది. బావాజీ పరమాత్మతో పాచికలాడి గెలుపొంది శ్రీనివాసునితో ఐక్యమై తిరుపతిలో నేడు ఆచార్యపీఠమందుండి ధన్యవాదము లందుకొన్నాడు. శ్రీమన్నారాయణుడు భూలోకమునకు విచ్చేసి శిలారూపమెట్లు చెందెను?

లక్ష్మీవిలాసం — శ్రీనివాసకళ్యాణం — పద్మావతి సల్లాపం — చూడండి.

*Apply to:—*

**FAMOUS FILMS,**
**Golkar Bunglow, Kolhapur.**

'వేంకటేశ్వర మహాత్మ్యం' (1939) పత్రికా ప్రకటన – *ఆంధ్రపత్రిక డైలీ, 12 ఫిబ్రవరి 1939*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Venkateswara+Mahatyam+Cinema+Navala**

* * *